# టీజీఓ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా ముస్లిం ఉద్యోగులకు, సోదరులకు ఆదివారం సాయంత్రం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఖమ్మంలోని టీజీఓ భవనంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న ముస్లిం ఉద్యోగులకు టీజీఓ నాయకత్వం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ, రాష్ట్ర కార్యకర్గం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం టీజీఓ జిల్లా అధ్యక్షులు వెంకట పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, బానోత్ దస్రు, కోశాధికారి కస్తాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా టీఎన్జీఓస్ నాయకులు కొణిదల శ్రీనివాసరావు, గుంటుపల్లి శ్రీనివాసరావు, పొట్టపెంజర రామయ్య, గంగవరపు బాలకృష్ణ, తాళ్లూరి శ్రీకాంత్, హరికృష్ణ, జయపాల్ విజయ్‌కుమార్, దుర్గాప్రసాద్, ఆయుష్ ప్రకాష్, ఖమ్మం జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు భూక్యా నాయక్, ప్రభుత్వ డ్రైవర్ల



సంఘం అధ్యక్షులు హకీం, పంతులు, సలీమ్, కోటేశ్వరరావు, ఖమ్మం జిల్లా ఉపాధ్యాయ సంఘాలైన యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.నాగమల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, రంజాన్, మహ్మద్ అలీ, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు వై. వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రంగారావు, పీఆర్‌టీయూ మాజీ అధ్యక్షులు మధు, ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, కార్యదర్శి విజయ్, ఎస్టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు, సీపీఎస్ జిల్లా కార్యదర్శి చంద్రకంటి శశిధర్, పాల్గొన్నారు.



ఖమ్మం జిల్లాలోని ముస్లిం ఉద్యోగులకు నెలరోజులు ఉపవాస దీక్షలు చేస్తున్న సందర్భంలో ఉద్యోగులందరూ ఐకమత్యంగా ఏకతాటిపైకి వచ్చి సంఘటితంగా పనిచేసేందుకు గాను ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం జిల్లాలోని ఉద్యోగులందరినీ ఐక్యం చేయడమే తమ లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ఇదే విధంగా ఖమ్మం జిల్లా కమిటీని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. మనం అందరం ఐక్యంగా ఉంటే మనహక్కులను సాధించు కోవడానికి సులభమౌతుం దన్నారు. అనంతరం టీజీఓ రాష్ట్ర కార్యవర్గం ఎన్నికైన తరువాత తొలి సారిగా ఖమ్మం జిల్లాకు వచ్చిన సందర్భంగా టీజీఓస్ ఖమ్మం జిల్లా నాయకత్వం, వివిధ డిపార్ట్‌మెంటు అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు రాష్ట్ర కార్యవర్గాన్ని శాలువాలతో, పూలదండలు, మొమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నయీమ్ పాషా, కృష్ణారావు,జీవీ రామకృష్ణ, సతీష్, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, కృష్ణ,రాజశేఖర్, రామమూర్తి, బాలాజీ, హరికిషన్, పుష్పరాజ్, మంజుల, పద్మలత, పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టీ జీ ఓ న్ జిల్లా




అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి, ట్రెజరర్ శేషు ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులు రమేష్, వాసిరెడ్డి శ్రీనివాస్, మహిళా అధ్యక్షులు ఉషశ్రీ, సుధారాణి, పాల్గొన్నారు.